# గ్రూప్-3 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- భూపాలపల్లి జిల్లాలో 17 పరీక్ష కేంద్రాలు, 3,707 మంది అభ్యర్థులు
- రీజినల్ కోఆర్డినేటర్ వెంకన్న

మీడియాతో మాట్లాడుతున్న రీజినల్ కో-ఆర్డినేటర్ వెంకన్న

భూపాలపల్లి రూరల్, నవంబర్ 16: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆది, సోమవారాలు నిర్వహించ నున్న గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రీజి నల్ కోఆర్డినేటర్, నోడల్ అధికారి వెంకన్న తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా పగడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని చె ల్పూర్, గణపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గణ పురం మోడల్ స్కూల్, గాంధీనగర్ సీఎస్ఐ హై స్కూల్, భూపాలపల్లి మాంటిస్సోరి హై స్కూల్, డీఏవీ కేటీటీపీ జెన్కో హైస్కూల్, శ్రీ చైతన్య హై స్కూల్, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్, జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సంఘ మిత్ర డిగ్రీ, పీజీ కళాశాల, భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భూపాలపల్లి బిట్స్ హై స్కూల్, సెయింట్ పీటర్ హై స్కూల్, ఎస్ఆర్ డీజీ హైస్కూల్, భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశా లల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివ రించారు. జిల్లాలో 3,707 మంది అభ్య ర్థులు పరీక్షకు హాజరుకా నున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆరు రూట్లను ఏర్పాటు చేసి, అధికారులను నియమించామని, 17 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 17 మంది అబ్జర్వర్లు, స్పెషల్ ఫ్లైయింగ్ స్క్వాడ్స్‌ను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థు లకు ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, మంచినీరు, వైద్య సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, కేంద్రాల సమీ పంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచిం చారు. ఆదివారం ఉదయం పరీక్షకు 9:30, మధ్యాహ్నం పరీక్షకు 2:30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లాలని, ఆ తర్వాత ఎవరినీ అనుమతించమని స్పష్టం చేశారు.

### ములుగులో తొమ్మిది కేంద్రాలు..

ములుగురూరల్ : గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ టీఎస్ దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 2,173 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 9 సెంట ర్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. హనుమకొండ, ఏటూరునాగారం నుంచి నాలుగు ప్రత్యేక బస్సులను ఆర్టీసీ ద్వారా నడిపిస్తున్నట్లు తెలి పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి 3 కిలో మీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిం చనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల హాల్ టికెట్‌పై ఫొటో కనిపించకపోతే డిక్లరేషన్ ఫారంపై ఫొటో అంటించి, గెజి టెడ్ ఆఫీసర్‌తో కానీ, అభ్యర్థి చివరగా చదివిన విద్యా సంస్థ ప్రిన్సిపాల్‌తో కానీ సంతకం చేయించి, తీసుకు రావాలని సూచించారు. అభ్యర్థులు సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 18004257109లో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆలయాల్లో భక్తుల సందడి

రేగొండ : స్వామి వారికి మొక్కులు చెల్లిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

కాళేశ్వరం/రేగొండ/వెంకటాపూర్/ఏ టూరునాగారం, నవంబర్ 16 : కార్తిక మాసం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో శని వారం నవగ్రాహ శని పూజలు, కాలసర్ప పూజలు చేశారు. శుభనందాదేవి (పార్వతి అమ్మవారు)ఆలయంలో కుంకుమ అర్చ నలు చేశారు. వివిధ పూజల ద్వారా రూ.3.50 లక్షల వరకు ఆదాయం వచ్చి నట్లు ఆలయ బాధ్యులు తెలిపారు. అలాగూ. రేగొండ మండలంలోని తిరుమ లగిరి శివారు బుగులోని వేంకటేశ్వర స్వామి జాతర రెండో రోజూ వైభవంగా జరిగింది. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జాత రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా వెంకటస్వామి, ఈవో బిళ్ల శ్రీని వాస్ పర్యవేక్షించారు. కాగా, బుగులోని జాతరను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూద నాచారి సందర్శించి, స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట సదనందం, రాజిరెడ్డి నర్సింగరావు ఉన్నారు. వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయం కూడా భక్తులు, పర్యాటకులతో సందడిగా మారింది. చెట్ల కింద మహిళలు దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఏటూరునాగారంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్ర తాలు నిర్వహించారు. 70 మంది దంప తులు పాల్గొని పూజలు చేశారు. అర్చ కులు నాగేశ్వర్‌రావు శర్మ, మణికంఠ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ అలువాల శ్రీని వాస్, కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, కోశాధి కారి ధీన బాంధవస్వామి, పెండ్యాల సంతోశ్, చెన్న రాంబాబు పాల్గొన్నారు.

## నిబద్ధతకు నిదర్శనం తెల్ల కోటు : ఎమ్మెల్యే జీఎస్ఆర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

గణపురం, నవంబర్ 16 : వైద్యులు, వైద్య విద్యార్థులు ధరించే తెల్ల కోటు రోగు ల సంరక్షణపై నిబద్ధతను సూచిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు అన్నారు. శనివారం భూపా లపల్లిలోని జిల్లా ప్రభుత్వ వైద్య కళాశా లలో జరిగిన 'వైద్య విద్యార్థులకు తెల్ల కో టు' వేడుకకు ముఖ్య అతిథిగా ఆయన హా జరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు శ్రీకారం చు ట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ప్రజా పాలనంటే బస్సు ప్రయాణమేనా?'

కృష్ణ కాలనీ, నవంబర్ 16: ప్రజా పాలన అంటే ఉచిత బస్సు ప్రయాణ మేనా? అని ధర్మ సమాజ్ పార్టీ జయశం కర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారెంటీల హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇప్పటివ రకు ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని భాస్కర్ గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లకు స్థానిక ఎమ్మెల్యే మూడుసార్లు సర్వే చేయించి, ఇప్పటి వరకూ పట్టాలు ఇవ్వలేదన్నారు. సమావే శంలో కండె రవి, చిట్యాల శ్రీనివాస్, కోకిల జితేందర్, చెన్నూరి నరసింహ, కుర్రి స్వామినాథన్, బండారి దశరథం, దూడపాక రాజు, దూడపాక శ్రీకృష్ణ, గుండ్ల ఓంకార్ పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పనిచేయాలి : డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ములుగురూరల్, నవంబర్16 : జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. శనివారం ఆయన ములుగులో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్య సాధనలో పనితీరును మెరుగుపర్చుకోకుంటే శాఖ పర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ప్రోగ్రాం అధి కారులు డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, సిబ్బంది దుర్గారావు, శంకుతల, సాంబయ్య, సంజీవరావు, సత్యనారాయణ, సంజీ వరావు, వెంకట్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వినోదర్‌పాల్గొన్నారు.

## 20న జాబ్ మేళా

కృష్ణ కాలనీ, నవంబర్ 16 : భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో పక్కన గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి, కల్పనా శాఖ అధికారి అరూరి శ్యామల శనివారం తెలిపారు. వరంగల్ ఆదర్శ ఆటోమొబైల్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో జయశంకర్ భూపాల పల్లి, వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లాల్లో పని చేయడానికి 30ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 25 నుంచి 35ఏళ్లలోపు ఉండి, ఏదైనా డిగ్రీ పాస్ కావాలని తెలిపారు. 9701 078288, 7702457968, 9502468800 సంప్రదించాలన్నారు.

## హైటెక్ కాలనీవాసుల ఆర్థికసాయం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 16 : పట్టణంలోని మంజూర్ నగర్ బీసీ కాలనీలో నివసిస్తున్న గర్మల రమేశ్ భార్య రజిత ఈనెల 8న మృతిచెం దగా బాధిత కుటుంబానికి శనివారం ముంజూర్‌నగర్ హైటెక్ కాలనీ ప్రజలు తమ వంతు ఆర్థికసాయంగా రూ. 26 వేలు అందించారు. కార్య క్రమంలో తూడి భాస్కర్ రెడ్డి, బొమ్మకంటి పవన్ కుమార్, సామల లక్ష్మీ రెడ్డి, కుప్పాల ప్రభాకర్, పిన్నింటి శ్రీనివాసరావు, రత్నం రోషిరెడ్డి, తోట పల్లి వైకుంఠ, గోపతి రాజు, చల్ల రవీందర్‌రెడ్డి, పోతునూరు శశికాంత్, పంచ నేని రాము, పసునూటి సుమన్, క్యాతం సతీశ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మత్స్యకారుడి మృతి

నగేశ్(ఫైల్)

ఏటూరునాగారం, నవంబర్ 16 : మండల కేంద్రా నికి చెందిన మత్స్యకారుడు గగ్గూరి నగేశ్(42) శుక్ర వారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివ రాలు ఇలా ఉన్నాయి. నగేశ్ చేపలు పట్టడంతో పాటు కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం గోదావరిలో చేపలు పట్టేం దుకు వలలు వేసి వచ్చాడు. మానసపల్లి శివారులో సాగు చేస్తున్న మిర్చి తోటకు రాత్రి తడి పెట్టి, చేపల కోసం వేసిన వలలు తీసుకవచ్చేందుకు బైక్‌పై బయలు దేరాడు. జాతీయ రహదారిపై వెళుతుం డగా వెనుక నుంచి శంకరాజుపల్లి గ్రామానికి చెందిన హరిసాయి మరో బైక్‌తో ఢీ కొట్టాడు. దీంతో నగేశ్ కింద పడి తలకు తీవ్ర గాయాలతో అక్క డికక్కడే మృతి చెందాడు. హరిసాయి కూడా గాయ పడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్థానిక వైద్యశాలకు తరలించారు. శని వారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలి పారు మృతుడికి భార్య సుమలత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు : డీపీవో

కృష్ణకాలనీ, నవంబర్ 16 : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని భూపాలపల్లి జిల్లా పంచాయతీ శాఖ అధికారి నారాయణరావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డీపీవో నారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో వీరభద్రయ్య, ఉపాధ్యాయులు రహీంపాషా, శేఖర్, క్రాంతి కుమార్, కల్పన, గ్రంథాలయ సిబ్బంది టీ చంద్రమౌళి, శారద, రవీందర్, బీ రాకేశ్, మంజుల పాల్గొన్నారు.

### గ్రంథాలయంలో కవి సమ్మేళనం

ములుగురూరల్ : జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ముందుగా గ్రంథాలయ పితామహుడు ఎస్వీ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి సమ్మక్క, సిబ్బంది నిఖిల్, రాకేశ్, కవులు సాదయ్య, శ్రీనివాస్, రాజు, లెనిన్, హమీద్, నాగేందర్, రాజమౌళి, రాజు, కుమార స్వామితో పాటు దుర్గం మల్లయ్య పాల్గొన్నారు.

## ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం

వెంకటాపూర్, నవంబర్ 16 : పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరం గల్ జిల్లా ఆధ్వర్యంలో మండలంలోని ఇంచెంచెరువుపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం శనివారం నిర్వహించారు. ములుగు జిల్లా వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే కొమురయ్య పాల్గొని పశువుల్లో కృత్రిమ గర్భధారణ వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. కార్య క్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఐలుమల్లు, గోపాలమిత్రలు శ్రీని వాస్, సత్తిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో హద్దు రాళ్ల తొలగింపు

గాంధీనగర్ ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

గణపురం, నవంబర్ 16 : మండలంలోని గాంధీనగర్‌లోని పరకాల-భూపాలపల్లి ప్రధా న జాతీయ రహదారి పక్కన 205, 206 సర్వే నంబర్ ప్రభుత్వ భూముల్లో కొందరు కబ్జాదారులు ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయి స్తుండగా శనివారం తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో డీటీ భాస్కర్, ఆర్ఐ రహమద్ పాషా, రెవెన్యూ సిబ్బంది కలిసి స్థలాన్ని పరిశీలించారు. కబ్జా దారులు ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొల గించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభు త్వ స్థలాలు ఎవరు ఆక్రమినా ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పరామర్శిస్తున్న గండ్ర జ్యోతి

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిట్యాల, నవంబర్ 16 : మండల కేంద్రా నికి చెందిన కోడెల నర్సయ్య ఇటీవల అనారో గ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి శనివారం పరామర్శించారు. న ర్సయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పార్టీ యూత్ మండలాధ్యక్షుడు తౌటం నవీన్, సీనియర్ నాయకులు పిట్ట సురేశ్, కోడెల సదానదం, అశోక్ ఉన్నారు.

### బాధిత కుటుంబానికి గండ్ర జ్యోతి పరామర్శ

కృష్ణ కాలనీ, నవంబర్ 16 : గణపురం మండలంలోని చెల్పూర్ కేటీపీపీలో అకౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చెప్యాల శ్రీధ ర్‌రావు ఇటీవల గుండెపోటుతో మరణించగా బాధిత కుటుంబాన్ని వరంగల్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గం డ్ర జ్యోతి శనివారం పరామర్శించారు. పెద్ద పల్లి జిల్లా రామగుండంలోని మృతుడి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో గణపురం పీఏసీఎస్ మాజీ చైర్మన్ పూర్ణ చందర్‌రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

## చైన్‌పాకలో వైద్య సేవలు కరువు : కేవీపీఎస్

చిట్యాల, నవంబర్ 16 : మండలంలోని చైన్‌పాక పల్లె దవాఖానలో వైద్య సేవలు అందడం లేదని కేవీపీఎస్(కుల వివక్ష వ్యతి రేక పోరాట సంఘం) జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. శనివారం ఆయన ప్రజా సమస్యలు, వైద్య సేవలపై సర్వే నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైన్‌పాకలోని పల్లె దవాఖానకు ఎంఎల్‌హెచ్ పీ(మిడ్ లెవల్ హెల్త్ కేర్ (ప్రొవైడర్) వైద్యు రాలు మధురాని కొంతకాలంగా హాజరుకా వడం లేదన్నారు. దీంతో టేకుమట్ల మండలం వెలిశాల పీహెచ్‌సీ పరిధిలో ఉన్న చైన్‌పాక గ్రామంలో వైద్య సేవలు అందడం లేదన్నారు. మండల పరిధిలోని ఒడితెల, వెలిశాల పీహెచ్ సీలకు వెళ్తామన్నా బస్సు సౌకర్యం లేదని, దీంతో సబ్ సెంటర్ పరిధిలోని ఐదు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పల్లె దవాఖానలో వైద్య సేవలు అందుబాటు లోకి తీసుకురావాలని కోరారు. లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ విషయమై వెలిశాల పీహెచ్‌సీ వైద్యురాలు ఆశాజ్యోతిని ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె స్పందించలేదు.

## బైక్‌ను ఢీకొట్టిన కారు : ఇద్దరికి తీవ్ర గాయాలు

ములుగురూరల్, నవంబర్ 16 : బైక్‌ను కారు ఢీకొట్టగా ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘట న ములుగు మండలం జాకారం గ్రామంలోని జాతీయ రహదారిపై శనివారం ఉదయం చో టు చేసుకుంది. అబ్బాపురం గ్రామానికి చెం దిన మోటపోతుల భద్రయ్య, శ్రీరాములపల్లికి చెందిన ఉయ్యాల బాబు గీత కార్మికులు కా గా, జాకారంలోని ఈత చెట్టు నుంచి కల్లును తీసుకొని బైక్‌పై వెళ్తూ జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో హనుమకొండ నుంచి అబ్బాపురం గ్రామాని కి చెందిన సూరం రాజేందర్ మరో వ్యక్తితో క లిసి బైక్‌పై ములుగు వైపు వస్తూ జాకారం వ ద్ద వారిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న భద్రయ్య, బాబులకు తీవ్రగాయాల య్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ములుగు ప్రభుత్వ దవాఖాన కు తరలించారు.

ప్రథమ చికిత్స అనంతరం ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యు లు ఎంజీఎం కు తరలించారు. అక్కడ ఉయ్యా ల బాబు ప రిస్థితి మరీ విషమంగా ఉండడం తో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ప్రమాద స్థలాన్ని ఎస్సైతో పాటు సీఐ శంకర్ పరిశీలించి, వివరాలను సేకరించారు.

## 'రుణమాఫీ చేయకపోతే మూల్యం తప్పదు'

కృష్ణకాలనీ, నవంబర్ 16 : రాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హెచ్చరిం చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో పైళ్ల శాంతికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావే శాల్లో శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వానకాలం సీజన్ పూర్తయినా రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు. కొత్తగా రూపొందిం చిన ఆర్‌వోఆర్ చట్టం ముసాయిదాపై చర్చించి, అందరి అభిప్రాయాలు తీసుకోవా లన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు లందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేయాల న్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, మామిడాల సమ్మి రెడ్డి, పరామండ్ల రాజయ్య, పెంట రవి, కొరిమి సుగుణ, సోతుకు ప్రవీణ్ కుమార్, రాజయ్య, నభీ, చంద్రమొగిలి, కుమారస్వామి, జోసెఫ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు లేకపోయినా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కన్నాయిగూడెం, నవంబర్ 16 : మండల కేంద్రంలో ప్రభుత్వం సేకరించే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అధికారులు లేకుండానే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడంపై విమర్శలు వస్తున్నాయి. రైతులు తీసుకొచ్చిన వడ్లను ప్రభుత్వం కొంటుందా..? లేక దళారుల చేతుల్లోకి పోతున్నాయని అని పలువురు ప్రశ్నిస్తున్నారు. శనివారం బీజేపీ దళిత మోర్చా అధికార ప్రతినిధి జాడి రామరాజు మీడియాతో మాట్లాడు తూ మండలంలో అధికారులు కాంగ్రెస్ పార్టీలో విలీనమయ్యారా? అంటూ సంచలన ఆరోపణలు చేశారు. మండలకేంద్రంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ప్రారంభమవుతున్నా అధికారులకు సమాచారం లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో సేకరించిన ధాన్యం అంతా పక్కదారి పడుతుందని, సత్వరమే ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పం దించి విచారణ చేపట్టి, రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు.

## డిసెంబర్ 1నుంచి టాక్సీ, మోటర్ క్యాబ్ సబ్సిడీ నిలివేత

భూపాలపల్లి రూరల్, నవంబర్ 16: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీ-ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ లబ్ధి దారులకు అందిస్తున్న టాక్సీ, మోటార్ క్యాబ్ సబ్సిడీని డిసెంబర్ 1 నుంచి నిలిపివేయనున్నట్లు జిల్లా పరిశ్రమల మేనేజర్ సిద్ధార్థ్ తెలి పారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ ఆదేశానుసారం పథకం నిలిపివేస్తు న్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## బిర్సాముండా జయంతి

వాజేడు, నవంబర్ 16 : మండలంలోని పేరూరు బాలుర ఆశ్రమ పాఠశాల వద్ద శనివారం భగవాన్ బిర్సాముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. బిర్సాముండా స్వాతంత్ర్యానికి ముందు ఆదివాసీ హక్కులు, అస్తిత్వం కోసం బ్రిటిష్‌వారిపై ఉద్యమించారని కొనియా డారు. ఉపాధ్యాయులు సిద్ధబోయిన భద్రాచలం(బద్రి), రాజేంద్రప్ర సాద్, చేలే నాగేంద్రప్రసాద్, పీఈటీ మడప యశోద పాల్గొన్నారు.

## 'ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి'

ములుగురూరల్, నవంబర్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ తరుణ్ డిమాండ్ చేశారు. ములుగులో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం, ఉపాధితోపాటు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇండ్లను అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమా వేశంలో నాయకులు మల్యాల మనోహర్ పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైరు చోరీ

కాటారం, నవంబరు 16 : మండలంలోని రేగులగూడెం పరిధి చల్లపల్లి సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి కాపర్ తీగను దొంగిలించారు. గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాస్, సతీశ్ తదితర రైతులకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ ఇటీవల కాలిపోగా మరమ్మతు అనంతరం శుక్రవారం తిరిగి పొలాల వద్ద గల గద్దెపైకి చేర్చారు. శనివారం ఉదయం పొలాల వద్దకు రైతులు వెళ్లి చూసేసరికి ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి ఉంది. దొం గలు ఆయిల్ పారబోసి కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లినట్లు గుర్తించి, వెంటనే విద్యుత్, పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. లైన్‌మన్ ప్రవీణ్, కానిస్టేబుల్ రఘు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘట నపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు రైతు శ్రీనివాస్ తెలిపారు.

## వానరానికి దహన సంస్కారాలు

టేకుమట్ల, నవంబర్16 : మండలంలోని రామకృష్ణపూర్ (టీ) మసీదు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన వానరా నికి భక్తులు దహన సంస్కారాలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరం చుట్టూ కోతులు గుమిగూడి లేపే ప్రయత్నం చేయడం పలువురిని కంట తడిపెట్టించింది. దీంతో హనుమాన్ భక్తు లు దాన్ని వాహనంలో ఊరు బయటికి తరలించి దాహన సంస్కారా లు నిర్వహించారు. వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు క ధం రాజేశ్వర్‌రా వు, మాజీ సర్పంచ్ గునిగంటి మహేందర్‌గౌడ్, బొల్లు మహిపాల్‌రెడ్డి, దేవునూరి రంజిత్, సల్పాల కుమార్, సాద తిరుపతి పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విద్యుత్ ఉద్యోగులు

కృష్ణ కాలనీ, నవంబర్ 16 : భూపాలపల్లి జిల్లా పరిధిలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు మానవత్వం చాటుకున్నారు. జిల్లా కేంద్రంలోని మానసిక, చెవిటి, మూగ పాఠశాల విద్యార్థులకు శనివారం రూ.20వే లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సర్కిల్ సూపరిండెంట్ ఇంజినీర్ బీ మల్చూర్ నాయక్ మాట్లాడుతూ మాన సికంగా అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు సేవ చేయడం అదృ ష్టంగా భావించాలన్నారు. ప్రతి నెల భూపాలపల్లి సర్కిల్‌లోని విద్యుత్ ఉద్యోగులు తమ వంతుగా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈ పాపిరెడ్డి, హెచ్‌ఎంఆర్డీఎస్ కరస్పాండెంట్ ఏ రజిత, టౌన్ ఏఈ కే విశ్వాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర కుల సర్వే

వాజేడు/ కాటారం/ మహదేవపూర్, నవంబర్ 16 : ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ కుల సర్వే కొనసాగుతోంది. శని వారం వాజేడు మండలంలోని ధర్మవరం, రాంపురం, నాగారం, వాజేడు, కొంగాల, రాజీవ్‌నగర్‌కాలనీ, జగన్నాథపురం గ్రామల్లో ఎన్యూమారేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు. సర్వేను మండల ప్రత్యేక అధికారి సర్దార్‌సింగ్, ఎంపీవో శ్రీకాంత్‌నాయుడు, తహసీ ల్దార్ వీరభద్రప్రసాద్ పరిశీలించారు. ఎన్యుమనేటర్లకు సూచనలు ఇచ్చారు. అలాగే, కాటారం మండలంలోని 24 జీపీల పరిధిలో 89 మంది ఎన్యుమరేటర్లు శనివారం 1010 కుటుంబాలను సర్వే చేశారు. ఇప్పటి వరకు 12,191 కుటుంబాలకు 8.200 కుటుంబాల సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. సర్వే తీరును ఎంపీడీవో బాబు, తహసీల్దార్ నాగరాజు పర్యవేక్షించారు. మహదేవపూర్ మండలంలో జరిగిన సర్వేలో పంచాయతీ కార్యదర్శులు కల్పన, దామోదర్ రెడ్డి, అంజలి రెడ్డి, మహేశ్, రమేశ్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, జీపీ సిబ్బంది వంగల రాజమౌళి, గరిగే రమేశ్, సంతోశ్, అంజి, కూతుబ్ తదితరులు పాల్గొన్నారు.

## విడిది గృహాలు అందుబాటులో ఉండాలి

తాడ్వాయి, నవంబర్ 16 : మేడారంలో భక్తుల సౌకర్యార్థం నిర్మిం చిన విడిది గృహాలు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కోవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ సూచించారు. మేడారం పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విడిది గృహాలను శనివారం ఆయన సందర్శించారు. విడిది గృహాల్లో పని చేస్తున్న 15 మంది సిబ్బందికి జీతాలు చెల్లించకపోవడంతో ఆరు నెలలుగా విధు లకు హాజరు కావడం లేదు. దీంతో గృహాల నిర్వహణ నిలిచిపో యింది. వారం క్రితం మంత్రి సీతక్క చొరవతో జీతాలు చెల్లించడంతో వారు తిరిగి విధులకు హాజరయ్యారు. ఈ మేరకు డీపీవో సిబ్బందితో మాట్లాడి విడిది గృహాల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. సమ స్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి కొర్ని బెల్లి సతీశ్‌కుమార్‌కు సూచించారు.

## లోన్ ఇప్పిస్తానని మోసం చేసిన మహిళ పై కేసు

మహదేవపూర్, నవంబర్ 16 : లోన్ ఇప్పిస్తానని మోసం చేసిన మహిళపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం.. పరకాల గ్రామానికి చెందిన రుద్రమ రజిని రూ.10 లక్షల లోన్ ఇప్పిస్తానని, అందుకు పది మంది గ్రూప్ సభ్యులు కావాలని, మహదేవపూర్‌కు చెందిన 9 మందిని గ్రూప్ సభ్యులుగా చేర్చుకుంది. ఒక్కొక్కరి దగ్గర రూ.3వేల చొప్పున మొత్తం రూ.27 వేలను రెండు నెలల క్రితం తీసుకుంది. రెండు నెలలైనా లోన్ ఇప్పించకపోవడంతో మోసపోయామని గ్రహించి 9 మంది సభ్యుల్లో ఒకరైన చింతకుంట్ల నాగమణి శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు రుద్రమ రజినీపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# నిత్య సాధనతో ఏదైనా సాధించవచ్చు

### సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి


భూపాలపల్లి ఏరియా కళాకారులతో జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 16 : క్రమశిక్షణతో నిత్యం సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వ ర్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో జరిగిన కంపెనీ స్థాయి కల్చరల్ పోటీల్లో భూపాలపల్లి ఏరియా కళాకారులు కవ్వాలి, ఫోక్ డ్యాన్స్ గ్రూప్ ఈవెంట్‌లో ప్రథమ బహు మతి సాధించినందుకు శనివారం తన కార్యాలయంలో కళాకారులను జీఎం రాజేశ్వర్‌రెడ్డి శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కోల్ ఇండియా స్థాయిలో కూడా ప్రతిభ చూపి, గోల్డ్ మెడల్స్ సాధించాలని సూచించారు. కాగా, సోలో ఈవెంట్లలో అడిచర్ల శ్రీనివాస్ కూచిపూడి నృత్యంలో ప్రథమ స్థానం, ఫ్లూట్ విభాగంలో ద్వితీయ స్థానం, కీర్తన విభాగంలో ఎం రజినీకాంత్ ప్రథమ స్థానం, కర్నాటక సంగీతంలో ద్వితీయ స్థానం, కవ్వాలి విభాగంలో బీ కుమారస్వామి, ఎస్ తిరుపతి, సారయ్య, నర్సయ్య, విజయ్, పాపా రావు, శ్రీకాంత్, రజినీకాంత్ మొదటి స్థానం, గ్రూప్ ఫోక్ డ్యాన్స్‌లో అడిచర్ల శ్రీనివాస్, కేశవులు, సురేశ్, రాజ్ కుమార్, నరేశ్, రవి మొదటి స్థానం సాధించారని జీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం ఎస్ కవీంద్ర, ఐఈడీ ఇంజినీర్ జ్యోతి, పర్సనల్ మేనేజర్ కే మారుతి, ఎస్టేట్ అధికారి సాగర్, కమ్యూనికేషన్ సెల్ అధికారి శ్రవణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

### కేటీకే-6 ఇంక్లైన్ గని తనిఖీ

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే-6 ఇంక్లైన్ గనిని జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి సందర్శించారు. గనిలోని 3 సీమ్ సెక్టార్ ఏ డెవలప్‌మెంట్ డిస్ట్రిక్ట్‌ను తనిఖీ చేసి, ఉపరితల భవిష్యత్ గురించి అడిగి తెలుసు కున్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అధి కారులకు సూచించారు. జీఎం వెంట ఏజెంట్ వెంకటర మణ, గని మేనేజర్ రామ్ భరోస్ మెహతో, గ్రూప్ ఇంజి నీర్ సారంగపాణి, సేఫ్టీ అధికారి జీ నాగరాజు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED TELECALLERS
jobs Apply Now!
★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

TO-LET

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

WANTED HOSPITAL STAFF
★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm
NTW-450

RENT
★3 floors building for rent, each floor has 3600sqft Ground floor for parking place available, opp:ASM DEGREE & PG WOMENS COLLEGE,Fort Road Warangal M: 9849987808/8309884828.
NTW-17373

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565